

కుష్టు నిర్మూలనకు విస్తృత చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లాలో కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. కుష్టు వ్యాధి కేసులను గుర్తించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నవంబర్ 17 నుండి 30 వరకు 14 రోజుల పాటు నిర్వహిస్తున్నందున, ప్రచారాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికిగాను కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్‌లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు విస్తృత చర్యలు చేపట్టబడుతున్నాయన్నారు. ప్రతి గ్రామం, వార్డులో ఈ వ్యాధి పై అవగాహన కల్పిస్తూ, అనుమానిత కేసులను వెంటనే ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని ప్రజలను కోరారు. కుష్టు వ్యాధి పూర్తిగా నయమయ్యే వ్యాధి అని ప్రజలు భయపడవలసిన అవసరం లేదన్నారు. ఈ సమావేశంలో టిబి నిర్మూలన అధికారి ఖాదర్ వలి, డిఇఒ బాలాజీ రావు, ఐసిడిఎస్ పీడీ హేమా సుజన్, సోషల్ వెల్ఫేర్ డి డి శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఆరోగ్యశ్రీ రోగుల అవస్థలు...!

రాష్ట్ర వ్యాపితంగా ఆరోగ్య శ్రీ సేవలు బంద్ కావడంతో జిల్లాలోనూ ఆ ప్రభావం కనిపిస్తోంది...ఈనెల 10 నుంచి జిల్లాలోని 35 ఎన్టీఆర్ వైద్యసేవల నెట్వర్క్ ఆస్పత్రులు సమ్మెకు వెళుతున్నట్లు ఏపి స్పెషాలిటీ ఆసుపత్రి అసోసియేషన్ (ఆషా) ప్రకటించింది. ఇందులో 10 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు న్నాయి..ఇందులో ఐదు ఆస్పత్రులు సమ్మెలో ఉన్నాయి.. రాష్ట్ర వ్యాపితంగా రూ.2700 కోట్లు బకాయిలుండగా, జిల్లా వ్యాపితంగా సుమారు రూ.200 కోట్ల పైనే బకాయిలున్నట్లు సమాచారం. ఎన్టీఆర్ ఆరోగ్య సేవలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ సుధీర్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం ఆసుపత్రులతో చర్చలు జరుపుతోందని, రోగులకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సమ్మెను ఆషా ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. రోగులు అవస్థలు పడుతున్నారు.

- వారం రోజులుగా నిలిచిన సేవలు
- ఆషా నేతలు సమ్మె సమీక్ష
- ప్రత్యామ్నయ చర్యలు-ప్రభుత్వం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆస్పత్రులకు బకాయిలుండడంతో ఆస్పత్రులు సమ్మెబాట పట్టాయి. రాష్ట్ర వ్యాపితంగా రూ.2700 కోట్లు బకాయిలున్నట్లు, వాటిని చెల్లించే వరకు సమ్మె కొనసాగుతోందని ఆషా తెలిపింది. 2005 నుంచి రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం అమలు జరుగుతోంది. నిధులు సక్రమంగా విడుదల కాకపోవడంతో అనేక ఆస్పత్రులు వైద్యసేవల నుంచి తప్పుకున్నాయి. జిల్లాలో ఎన్టీఆర్ వైద్యసేవ నెట్వర్క్ ఆసుపత్రులు 35 ఆసుపత్రులున్నాయి. ఇందులో 10 కార్పొరేట్ ఆస్పత్రులున్నాయి. మిగిలనవి ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులు. ఎన్టీర్ ఆరోగ్య సేవలు ట్రస్ట్ ద్వార 2446 వైద్యసేవలం దిస్తున్నారు. ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభించినప్పటి నుంచి ప్యాకేజీ పెరగలేదని ఆసుపత్రివర్గాలు చెబుతున్నాయి. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో రూ.5 లక్షలు ఉన్నదాని రూ.25 లక్షలకు పెంచారు. అనేక నిబంధనలు పెట్టారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య సేవలను రూ. 25 లక్షలకు పెంచింది. ఇందులో రూ.2.50లక్షల వరకు ఇన్సూరెన్స్ కంపెనీలు కవర్ చేస్తుండగా, రూ. 25 లక్షల వరకు ఆరోగ్య ట్రస్ట్ ద్వారా ఇస్తుందని ప్రభుత్వం ప్రకటించింది.

అరవింద్ ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ సేవల ఒపి లేకుండా ఖాళీగా ఉన్న దృశ్యం

ఆరోగ్యశ్రీ రోగుల అవస్థలు..

రాష్ట్రంలో ఎన్టీఆర్ వైద్యసేవలందిస్తున్న ఆసుపత్రులు సేవలు బంద్ చేయడంతో జిల్లాలోని రోగులు అవస్థలు పడుతున్నారు. కార్పొరేట్ ఆసుపత్రులు మెడికోవర్, అరవింద్ కిడ్నీసెంటర్, ఎంఎస్ ఆసుపత్రి, రెయిన్ బో ఆసుపత్రి, నెల్లూరు ఆసుపత్రులు సమ్మెలో ఉన్నాయి. నారాయణ ఆసుపత్రికి మెడికల్ కాలేజీ ఉండడంతో సేవలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఒపిలు తీసుకోవడం లేదు. ఆరోగ్య శ్రీ సేవలు ఏమీ అమలు జరగడం లేదు. ఇప్పటికే ఆసుపత్రుల్లోని డయాలసిస్ రోగులు, కిమో థెరఫీ, సేవలను ఆరోగ్య శ్రీ అధికారులు ఆసుపత్రులతో మాట్లాడి సేవలందిస్తున్నారు. కొత్తగా వచ్చే కేసులను ఆయా ఆసుపత్రులు తీసుకోవడం లేదు. ప్రభుత్వం ఈ ఆసుపత్రుల వద్ద ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసింది. అక్కడే అంబులెన్స్ ఏర్పాటు చేశారు. అత్యవసర సేవలు కావాల్సిన రోగులను ఇతర ఆసుపత్రులకు తరలిస్తున్నారు. కొద్ది రోజులుగా ఆసుపత్రుల్లోనే సేవలు తీసుకుంటున్న రోగుల పరిస్థితి దయనీయంగా మారింది. డబ్బులు చెల్లించే వైద్య సేవలు తీసుకోవాల్సి వస్తుంది. ఇప్పటికే వారం రోజులు కావడంతో రోగుల అవస్థలు వర్ణనాతీతంగా ఉంది. ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని సమ్మెకు ఉపసంహరించాలని రోగులు కోరుతున్నారు. ఆరోగ్యశ్రీ ఆసుపత్రులు మాత్రం తమకు రావాల్సిన బకాయిలు చెల్లిస్తేనే సేవలు కొనసాగిస్తామని ఆషా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్‌విఎల్ నారాయణరావు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వానికి తమ ఇబ్బందులు తెలిపామని, ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తుందన్నారు. ఇటీవల తమ ప్రతినిధులు కలెక్టర్లు, మంత్రులు, ఎంఎల్ఎలకు చెప్పినా ఎలాంటి ప్రయోజనమూ లేదని అందుకే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని తెలిపారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం- డాక్టర్ సుధీర్‌కుమార్

ఆరోగ్య ట్రస్ట్ ఆసుపత్రులు సమ్మె చేస్తున్నందున రోగులు ఇబ్బంది పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ సుధీర్‌కుమార్ తెలిపారు. కార్పొరేట్ ఆస్పత్రుల వద్ద అంబులెన్స్‌ను ఏర్పాటు చేశామని, అవసరాన్ని బట్టి ఇతర వాటిలో చికిత్స చేయిస్తున్నామ్నారు. ఆస్పత్రుల్లోని డయాలసిస్, కిమో థెరఫీ రోగులతో మాట్లాడి సేవలందిస్తున్నామన్నారు. ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అసవరం లేదని ప్రభుత్వం సమ్మె విరమణకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి

ప్రజాశక్తి -నెల్లూరు :రూరల్ నియోజకవర్గం పరిధిలోని టైలర్స్ కాలనీ వాసులకు ప్రభుత్వం ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ 31వ డివిజన్ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో బాధితుల ఇళ్లకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ మాట్లాడుతూ 31వ డివిజన్ పరిధిలో టైలర్స్ కాలనీ ఏర్పడి 25 సంవత్సరాలు అయినా ఇంతవరకు ఇంటి స్థలాలకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయకపోవడం దారుణమన్నారు.ఈ ప్రాంతంలోని ఇళ్లకు పట్టాలు మంజూరు చేయకపోవడం వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా సిసి రోడ్లు, డ్రెయినేజీ కాలువలు లేకపోవడం వలన వర్షాలు పడితే కాలనీ మొత్తం మురుగు నీరుతో నిండిపో తున్నాయన్నారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు కే. పెంచల నరసయ్య, నాగేశ్వర్ రెడ్డి, ఎస్‌కె. ఖలీల్, ఎస్‌కె. రహీం, జబ్బర్ బాయ్, సుబ్రమ్మణ్యం, గంగాధర్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిపిఆర్‌పై పిఎంపిలకు అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు

కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పి.ఎం.పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) సభ్యులు సి.పి.ఆర్ పై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని నారాయణ వైద్యశాల అత్యవసర విభాగాధిపతి డాక్టరు ఎస్.గోపాలకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం నారాయణ మెడికల్ కాలేజీ, హాస్పిటల్ లో పి.ఎం.పి సభ్యులకు సి.పి.ఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్ ఎమర్జెన్సీ విభాగాధిపతి డాక్టరు స్కంద గోపాలకృష్ణ మాట్లాడుతూ అక్టోబర్ 13నుంచి 17వ తేది వరకు ప్రపంచ సి.పి.ఆర్ అవగాహన వారంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమం నిర్వహించిన డాక్టరు గోపాలకష్ణకి, నారాయణ హాస్పిటల్ ఎ.జి.ఎం ఎ.సి.శేఖర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పి.ఎం.పి జిల్లా నాయకులు గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాద్, ఉప్పలపాటి రామదాసు, నంద్యాల మాలిని, సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థి ఆత్మహత్యపై విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి-నెల్లూరు

నార్త్ రాజుపాలెం ప్రాంతంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో డిప్లొమా మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడటం శోచనీయమని, ఈ ఘటన పై జిల్లా అధికార యంత్రాంగం సమగ్ర విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని డివైఎఫ్ఐ రూరల్ కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం డివైఎఫ్ఐ రూరల్ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని వేదాయపాలెం సెంటర్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రూరల్ కార్యదర్శి చైతన్య మాట్లాడుతూ నార్త్ రాజుపాలెంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో డిప్లమా మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఉదయ్ కిరణ్ ఆత్మహత్య చేసుకొని మరణించిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. ఈ ఘటనపై పోలీసు శాఖ వారు సమగ్ర విచారణ జరిపించి విద్యార్థి ఆత్మహత్య వెనకున్న అసలు కారణాలను వెలుగులోకి తీసుకొచ్చే విధంగా దర్యాప్తు చేయాలన్నారు. విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన సమయంలో అక్కడ దొరికిన ఉత్తరాన్ని కళాశాల సిబ్బంది చింపివేయడంలో గల ఆంతర్యమేమిటన్నారు. కళాశాల సిబ్బంది ఇటువంటి చర్యలకు పాల్పడటం దారుణమన్నారు. ఈ చర్యని డివైఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కళాశాల వారు ఎటువంటి తప్పు చేయకుంటే విద్యార్థి సూసైడ్ నోట్ ను చింపాల్సిన అవసరం ఏమిటన్నారు. విద్యార్థి ఆత్మహత్యకు సంబంధించి కళాశాల సిబ్బంది చెబుతున్న కారణాలు ఏవైతే ఉన్నాయో వాటన్నింటిపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలు భహిర్గతం చేయాలన్నారు. ఈ ఘటనపై కలెక్టర్ స్పందించి విచారణకు సంబంధించి ప్రత్యేకమైనటువంటి కమిటీ ఏర్పాటు చేసి విద్యార్థి ఆత్మహత్య నెలకొన్నటువంటి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ రూరల్ సహాయ కార్యదర్శి డి. రాజా , డివైఎఫ్ఐ రూరల్ కమిటీ సభ్యులు ఎస్.కె రోషన్ , డి. శ్రీనివాసులు, డి .సుబ్రహ్మణ్యం, టి. రవి, బి .వెంకటేశ్వర్లు , యు .అఖిల్ , డి .చంటి, ఎస్‌కె షేకర్, డి. తరుణ్ , జి . గణేష్, పి. కార్తీక్, లక్ష్మయ్య, మనోజ్, కార్తిక్, నరేష్, వెంకటేశ్వర్లు,చెంచురామయ్య, తిమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

ప్రత్యేక విద్యుత్ అదాలత్‌తో పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు

:విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రత్యేక విద్యుత్ అదాలత్ లు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార న్యాయస్థానం కృషి చేస్తుందని(సిజిఆర్ఎఫ్) చైర్ పర్సన్ వి. శ్రీనివాస ఆంజనేయ మూర్తి రిటైర్డ్ జిల్లా జడ్జి తెలిపారు.శుక్రవారం రామ్మూర్తి నగర్ సబ్ డివిజన్‌లో నగరానికి సంబంధించి ప్రత్యేక అదాలత్ నిర్వహించారు. వినియోగదారులు వచ్చి ఫిర్యాదులను లిఖిత పూర్వకంగా అందజేయగా ఒక సమస్యకు వెంటనే పరిష్కారం లభించిందన్నారు. .కార్యక్రమం లో ఆర్థిక సభ్యులు జి.మధు కుమార్, సాంకేతిక సభ్యులు ఏ.శ్రీనివాస బాబు, స్వతంత్ర సభ్యులు డబ్ల్యూ. విజయ లక్ష్మి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సునీల్, అశోక్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, జూనియర్ ఇంజనీర్స్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్ పర్సన్ ఆంజనేయ మూర్తి

కందుకూరులో వైసిపి రచ్చబండ

ప్రజాశక్తి-కందుకూరు: మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శుక్రవారం కందుకూరు పట్టణంలోని 6 వార్డులో ప్రారంభించడం జరిగింది. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాలతో కందుకూరు పట్టణం లోని 6 వ వార్డు లో మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఆ వార్డు లోని ప్రజలకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే కలిగే నష్టాలను గురించి వివరిస్తూ, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వారి నుంచి సంతకాలు సేకరించారు.అనంతరం 6 వార్డు అధ్యక్షులుగా షేక్ షాహుల్ నీ ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, జిల్లా సెక్రెటరీ తోకల కొండయ్య,రాష్ట్ర బూత్ కమిటీ సభ్యులు గణేశం గంగిరెడ్డి,జిల్లా ఇంటలెక్చువల్ విభాగం అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, గేరా మనోప

రచ్చబండ కార్యక్రమం

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

ప్రజాశక్తి-కందుకూరు: సిపిఐ నాయకులు కే వీరారెడ్డి భార్య కీర్తిశేషులు అంజమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా కందుకూరు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బాలికలకు ప్రోత్సాహక కార్యక్రమంను సిపిఐ నాయకులు కె.వీరారెడ్డి శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ రామకష్ణ, సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబులు పాల్గొని గత సంవత్సరం 10వ తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన షాజియాకు 5వేల రూపాయలు, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి 3000 రూపాయలతో పాటు పదవ తరగతి చదువుతున్న 170 మంది బాలికలకు ప్యాడ్లు, పెన్నులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారుఆర్,జిల్లా మున్సిపల్ సెక్రెటరీ నగల్ల నారయ్య, తదితరులు పాల్గొన్నారు.



3న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కందుకూరు: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి నవంబర్ 3వ తేదీ రాష్ట్రవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ పారిశుధ్య కార్మికుల యూనియన్ రాష్ట్ర సమితి పిలుపునిచ్చింది. అందులో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్ కు ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం సమ్మె నోటీసును అందజేశారు. ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పులి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-సైదాపురం :జస్టిస్ బిఆర్ గవాయిపై జరిగిన దాడిని భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా పరిగణించి దోషిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నక్కిన బోయిన గంగాధర్ మాదిగ డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రావ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలాలు వేసి స్థానిక స్టేషన్లో దాడికి నిరసనగా వినతిపత్రం అందజేశారు.బస్టాండ్, చీలు రోడ్డు సెంటర్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు.

ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి-నెల్లూరు: స్థానిక వనంతోపు సెంటర్ లో నిత్యం ట్రాఫిక్ జామ్‌లు, అస్తవ్యస్తం గా ఉన్న ట్రాఫిక్ సమస్య తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ డిమాండ్ చేశారు. 20,21 వ డివిజన్ సిపిఎం శాఖలు ఆధ్వర్యం లో వనం తోపు సెంటర్ దగ్గర జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అనేక మంది భవన నిర్మాణ కార్మికులు, ఆటో కార్మికులు,మధ్యతరగతి ప్రజలు, చిరు వ్యాపారులు, విద్యార్థులు నిత్యం ఈ ప్రాంతం నుండి ప్రయాణాలు సాగిస్తూ ఉన్నారన్నారు. వారు ట్రాఫిక్ సమస్య కారణంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు.సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు పోతురాజు శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ ప్రాంత అవసరాలకు అనుగుణంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ వనం తోపు సెంటర్ లో లేదని, ఈ ప్రాంతం లో స్పీడ్ బ్రేకర్లు వేయాలని గతం లో అధికారులకు విజ్ఞప్తి చేసిన స్పందించలేదన్నారు. వెంటనే అధికారులు స్పందించి ఈ ప్రాంతం లో స్పీడ్ బ్రేకర్లు వేయడం తో పాటు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలన్నారు. క్రార్యక్రమంలో కె వి పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఎన్ రఘురామయ్య, శాఖ కార్యదర్శులు ఎన్ రమణయ్య, సి హెచ్ రత్నం, అల్లూరు శ్రీనివాసులు, శాఖ సభ్యులు, ఆటో కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న నాయకులు

సమష్టి కృషితోనే వెట్టిచాకిరి వ్యవస్థ నిర్మూలన

ప్రజాశక్తి-నెల్లూరు :సమిష్టి కృషితోనే వెట్టిచాకిరి వ్యవస్థకు నిర్మూలన సాధ్యమవుతుందని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో వెట్టి చాకిరి కార్మికుల నిర్మూలన కోసం ఏర్పడిన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.కార్యక్రమంలో సోషల్‌వెల్ఫేర్ డిడి శోభారాణి, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సుజాత, డిఆర్‌డిఎ పిడి నాగరాజకుమారి, ఎల్డిఎం మణి శేఖర్, డిఇఒ బాలాజీ రావు, ఐటిడిఎ పిఒ మల్లికార్జున్‌రెడ్డి, ఆత్మకూరు ఆర్‌డిఒ పావని, ఎఎస్‌ఐ వై.శ్రీహరి, కమిటీ సభ్యులు బషీర్, సుదర్శన్, దాసరి పోలయ్య, సత్యవతమ్మ, పాపయ్య పాల్గొన్నారు.

వర్షపు నీటి పారుదలకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ రామలింగాపురం అండర్ బ్రిడ్జి ప్రాంతంలో పర్యటించారు. వర్షాలకు అండర్ బ్రిడ్జి ప్రాంతంలో చేరే వరద నీటిని తొలగించేందుకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఏలాంటి అంతరాయమూ లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండకుండా, సమీపంలోనే డ్రెయిను కాలువల ద్వారా వరద నీరు ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు.అనంతరం 1వ డివిజన్ నవలాకుల గార్డెన్స్ ప్రాంతంలో శుక్రవారం పర్యటించారు.

కాపులను గాలికొదిలేశారు..

ప్రజాశక్తి గుడ్లూరు రూరల్ :కూటమిలో చేరి కాపులను గాలికి వదిలేసిన పవన్ కళ్యాణ్ కాపుల ఓట్లతో కూటమిలో చేరి గద్దెనెక్కిన పవన్ కళ్యాణ్ కాపులను గాలికి వదిలేసి వారి ప్రాణాలు కమ్మవారి చేతిలో గాలిలో కలసిపోతున్నా ఇంతవరకు పట్టించుకోకపోవడం సరికాదు అని 139బిసి కులాల రాష్ట్ర జెఎసి చైర్మన్ మిరియం శ్రీనివాసులు అన్నారు.బారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రామచంద్రయాదవ్ ఆదేశాల మేరకు గుడ్లూరు మండలం, దారకానిపాడు గ్రామం లో కమ్మకుల దురహంకారానికి బలైన తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబాన్ని శుక్రవారం మిరియం శ్రీనివాసులు పరామర్శించారు.

తిరుమలశెట్టి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-గుడ్లూర రూరల్: హత్యకు గురైన దారకానిపాడు గ్రామానికి చెందిన తిరుమల శెట్టి లక్ష్మీనాయుడు కుటుంబాన్ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తిరుమల సిటీ లక్ష్మీ నాయుడు భార్య సుజాతను వారి కుటుంబాన్ని పరామర్శించారు. హత్య ఎలా జరిగింది? ఎందుకు జరిగిందనే విషయాలను క్షుణ్ణంగా తెలుసుకొని ఇటువంటి దుర్ఘటన తన పరిధిలో జరగకూడదని చెప్పారు.ఈ 15 నెలల నుండి ఎంతో కష్టపడి పనిచేసున్నానని. ఇటువంటి దుర్ఘటన జరగటం తనకు కూడా చాలా దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. భవిష్యత్తులో ఇంకా ఎక్కడా కూడా ఇటువంటి ఘటనలు జరగకుండా చూసుకుంటానని లక్ష్మీ నాయుడు కుటుంబానికి తీవ్ర నష్టం జరిగిందన్నారు. కలెక్టర్‌తో మాట్లాడాలని అవుట్ సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తానని. హామీ ఇచ్చారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ ఒక టిడిపి రాజకీయ నాయకుడు కూడా మా ఇంటి వైపు రాలేదని. ఎందుకు గుర్తించలేదని వాపోయారు. తాను అండగా ఉంటాననిహామీ ఇచ్చారు.

పార్టీలో కండువాలే వేస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి

13 కుటుంబాలు టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-కందుకూరు: వలేటివారిపాలెం మండలంలోని అంకభూపాలపురం గ్రామంలో వైసిపికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన మొత్తం 13 కీలక కుటుంబాలు టిడిపిలో చేరాయి. వీరిని శుక్రవారం కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొత్త,పాత నాయకుల ఒదరూ కలసి సమన్వయంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఇతర నాయకులు పాల్గొన్నారు.

కాపులూరి కృష్ణకు 'బుర్రా' పరామర్శ

ప్రజాశక్తి-కందుకూరు: నియోజకవర్గం గుడ్లూరు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపులూరి కష్ణ ఇటీవల అనారోగ్యంతో హైదరాబాదులోని ఆస్టర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ శుక్రవారం హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. మనోధైర్యంతో కుటుంబ సభ్యులు ఉండాలని మంచి మనసు కలిగిన కృష్ణ త్వరగా కోలుకుంటారని ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి దోరశీల వెంకట్రామిరెడ్డి, కందుల కిరణ్,వెంకటేశ్వర రెడ్డి తదితరులున్నారు.

ఆడపిల్లను పుట్టనిద్దాం

ప్రజాశక్తి-కందుకూరు: ప్రాజెక్టు ఎ సెక్టార్ లోని సూపర్ వైజర్ ఎస్‌కె షకీలా బేగం సిడిపిఒ ఉషారాణి ఆదేశాల మేరకు పట్టణంలోని కేశవ పబ్లిక్ స్కూల్ లో "ఆడపిల్లను. పుట్టనిద్దాం " "ఆడపిల్లను. రక్షిద్దాం" "ఆడపిల్లను చదివిద్దాం" అనే నినాదం తో జాతీయ బాలికల దినోత్సవం జరిపించారు.ఈ కార్యక్రమంలో ఆడ పిల్లలు ఈ రోజుల్లో అన్నీ రంగాలలో ముందు ఉండాలని ఒక అమ్మాయి చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం చదువు కుంటుందని చదువు వల్ల ఆ కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. తద్వారా ఆ కుటుంబం ఆర్థికంగా వద్ధి చెందుతుంది తెలిపారు. కార్యక్రమంలో కేశవ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ జె రాఘవయ్య ,అంగన్వాడీ కార్యకర్తలు శ్రీదేవి. శ్రీలక్ష్మి ,కేశవ కుమారి, విజయ కుమారి ,యాస్మిన్, షాకిరా పాల్గొన్నారు.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు: విద్యుత్తు సంస్థలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగుల సమస్యలకు కూటమి ప్రభుత్వం పరిష్కారం చూపించాలని ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం జిల్లా విద్యుత్ భవన్ వద్ద యాజమాన్యంతో జరిగే చర్చలకు మద్దతుగా స్ట్రగుల్ కమిటీ ధర్నా కార్యక్రమం నిర్వహించింది ఈ కార్యక్రమానికి యుఇఇయు రాష్ట్ర అధ్యక్షులు దుగ్గిరాల సూరి బాబు, జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు హాజరతయ్య, జకీర్ హుసేన్ , యుఈసిడబ్ల్యూయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలనేది చిరకాల కోరిక, న్యాయమైన డిమాండ్ అన్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వానికి ఉన్న అడ్డంకులు ఏమిటని ప్రశ్నించారు. కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు నేరుగా అందజేయడం ద్వారా ప్రభుత్వానికి రూ. 192 కోట్లు మేరకు ఆదాయం అవుతుందన్నారు. అంతే కాకుండా కార్మికుల వేతన వ్యత్యాసాలను సవరించవచ్చుని, పీస్ రెట్ వర్కర్లకు కనీస వేతనం చెల్లించటం వల్ల సంస్థకు ఎంతో ప్రయోజనం ఉందన్నారు. సంస్థలో విలీనం వల్ల కార్మికులు లెక్క కట్టి దీనివల్ల సంస్థకు లాభం అంటుంటే నష్టం వచ్చే పనుల వైపు యాజమాన్యం, ప్రభుత్వాలు ఎందుకు మొగ్గు చూపుతున్నాయో అర్థం కావడం లేదన్నారు. గ్రేడ్.2 జెఎల్‌ఎంలకు ఏపిఎస్‌ఈబి సర్వీస్ రెగ్యులేషన్స్ వర్తింపచేయడానికి వచ్చే ఇబ్బందులు ఏంటంటూ ప్రశ్నించారు. 1.2.99 తర్వాత జాయిన్ అయిన కార్మిక ఉద్యోగుల పాత పెన్షన్ కోసం కమిటీ వేశారు.. అదిగో వచ్చే ..ఇదిగో ఇచ్చే! అంటూ 20 సంవత్సరాలు కాలయాపన చేస్తూ చివరకు మీకు రాదు అని ప్రకటించడం దుర్మార్గమన్నారు. చట్టాలు మార్చామన్నారు, నిన్న మొన్న ఎంపికైన కోట్ల కు పడగలెత్తిన ఎమ్మెల్యేలు, ఎంపీలకు కూడా రెండు మూడు పెన్షన్లు ఎలా ఇస్తున్నారు ? చట్టాలు ప్రజలకోసమా.. ఎంఎల్‌ఏ, ఎంపిల కోసమా అని ప్రశ్నించారు. ప్రజలకు చేయాలంటే కమిటీలు.. నివేదికలు..పరిశీలనలు అంటూ దాటవేస్తారు. అదే ఎంపిలకు, ఎంఎల్ఏలకు సంబంధించిన అంశాలైతే నేరుగా జీవోలు విడుదల చేసుకొని అమలు చేసుకుంటారు ఇదేక్కడి న్యాయం అన్నారు. కార్మిక ,ఉద్యోగుల పొట్టగొట్టే , విద్యుత్ సంస్థను ప్రయివేటు వారికి కట్టబెట్టే 9.10.25 న కేంద్రం ఇచ్చిన విద్యుత్ అమెండ్మెంట్ బిల్లును వ్యతిరేకిస్తున్నామన్నారు. సంస్థను ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్లడానికి సష్టించిన, కాంట్రాక్ట్ వర్కర్, జెఎల్ఎం గ్రేడ్ 2, పీస్ రెట్ వర్కర్ల ప్రయోజనాల కోసం, అందరికీ పాత పెన్షన్ వర్తింపజేయాలని. స్ట్రగుల్ కమిటీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి. ప్రసాద్, ఆటో రంగ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా పాల్గొని విద్యుత్ రంగం లో జరిగే చర్చలు కార్మిక,ఉద్యోగుల అనుకూలంగా లేకపోతే వారు తలపెట్టే ప్రతి కార్యక్రమానికి మద్దతు ఇస్తామన్నారు. కార్యక్రమంలో డిఇఇ రవి నారాయణ, రాష్ట్ర ఆఫీస్ బేరర్ పెంచల ప్రసాద్, జిల్లాకోశాధికారి గిరి బాబు,జిల్లా నాయకులు నాగయ్య, హరినారాయణ, విజయరామిరెడ్డి, దయాకర్, మహేష్, లక్ష్మీ పతి, అన్ని డివిజనల్ ల నుంచి కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న విద్యుత్ కార్మికులు, ఉద్యోగులు

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో పొదలకూరు రోడ్డు ప్రాంతంలో రోడ్లను ఆక్రమించి నిర్మించిన ఇండ్లు, దుకాణాలను తొలగించారు. అనుమతులు లేని నిర్మాణాలను, డ్రెయిను కాలువలను, రోడ్లను ఆక్రమిస్తూ ఏర్పాటుచేసిన ఇళ్లు, దుకాణాలను తప్పనిసరిగా తొలగించి వేస్తామని హెచ్చరించారు.

సిబ్బందికి దీపావళి కానుకలు

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగర పాలక సంస్థ 47 వ డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న శానిటేషన్ సిబ్బంది, స్ట్రీట్ లైట్ సిబ్బందికి స్థానిక కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ దీపావళి పండుగ పురస్కరించుకుని కానుకలు అందజేశారు. కామాటివీధి కృష్ణ మందిరం కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ హాజరయ్యారు.

2029 నాటికి సంపూర్ణ అక్షరాస్యత

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని నిరక్షరాస్యులైన వయోజనులను గుర్తించి, వారందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వర్తించి, 2029 నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు కృషి చేయాలని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర (న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం) కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ కాన్ఫరెన్స్ హాల్ విభాగంలో స్వయం సహాయక బందాలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

మాట్లాడుతున్న కమిషనర్

21 నుండి అదనపు పొగాకు కొనుగోళ్లు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రంలో 21నుండి క్లస్టర్ వారీగా అదనపు పొగాకు కొనుగోళ్లు జరుగనున్నట్లు వేలం నిర్వహణాధికారి జి.రాజశేఖర్ తెలియజేశారు. ఒక్కో బ్యారెన్‌కు 30బేళ్లు, అర బ్యారెన్‌కు 15పొగాకు బేళ్లు అమ్ముకొనేందుకు బోర్డు అనుమతి ఇచ్చిందన్నారు. అక్టోబర్ 21న మర్రిపాడు, 22న తిక్కవరం, పొంగూరు, గుండెమడకల, 23న డీసీపల్లి, నెల్లూరు పాలెం, దుత్తలూరు, ఆదురుపల్లి, 24న ఓపెన్ క్లస్టర్, 25న మొత్తం క్లస్టర్ల రైతులు తమ పొగాకు బేళ్లను అమ్ముకున్న అనంతరం వేలం కేంద్రం మూత పడనున్నట్లు ఆయన తెలియజేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని తూర్పు దూబగుంట గ్రామం ఒకే కుటుంబానికి చెందిన చవలమూడి బాబు, మమత, విభ, రోడ్డు ప్రమాదంలో మరణించగా టిడిపి మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందించారు. నాయకులు కొప్పర్ల వాజరత్ రెడ్డి, పిచ్చుపాటి చలపతి, సాధనాల కొండయ్య నాయుడు, కొప్పోలు కొండలరావు, గునుపాటి, రవీంద్ర రెడ్డి, చవలమూడి మాధవ, పెద్దన్న కాలనీవాసులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి : భూసార పరీక్షల పై స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాంలో ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు మండల వ్యవసాయ అధికారులు ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ హైస్కూల్లో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు భూసార పరీక్షలపై అవగాహనా సదస్సులో జిల్లా భూసార పరీక్ష కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు కన్నయ్య పాల్గొని భూసార పరీక్ష ఫలితాల ఆవశ్యకత వివరించారు. కార్యక్రమంలో నెల్లూరు డిఆర్‌సి వ్యవసాయాధికారి రామమోహన్, సహాయవ్యవసాయ సంచాలకులు చెన్నారెడ్డి, మండల వ్యవసాయాధికారి విజయభాస్కర్ పాల్గొన్నారు.

సిఎఫ్ఎంఎస్ ఐడిలు ఆమోదించండి..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఇటీవల నిర్వహించిన మెగా డిఎస్సి ద్వారా ఉద్యోగాలు పొంది నూతనంగా ఉద్యోగాల్లో చేరిన ఉపాధ్యాయులకు సిఎఫ్ఎంఎస్, హెచ్ఆర్ఎంఎస్ పరిశీలించి త్వరితగతిన ఆమోదించాలని యుటిఎఫ్ నాయకులు మంగళవారం ఆత్మకూరు సబ్ ట్రెజరీ అధికారికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో షేక్.ఖాదర్‌బాషా, వి.వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

అత్యున్నత ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి - ఉదయగిరి : పదవ తరగతి విద్యార్థులు నూటికి నూరు శాతం అత్యున్నత ఫలితాలతో ఉత్తీర్ణత సాధించాలని మండల విద్యాశాఖ అధికారి బి.శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గండిపాలెం, ఏపిఆర్ఎస్ గండిపాలెంను ఆయన సందర్శించి మాట్లాడు తూ విద్యార్థులు ఏ విషయంలో అయితే వెనకబడ్డారో ఆ విషయం ఉపాధ్యాయులు వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి వారు కూడా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించే విధంగా చూడాలని తెలిపారు. ఉన్నత పాఠశాల గండిపాలెం, ఏపిఆర్ఎస్ గండిపాలెం హెచ్ఎంలు ఆర్.రవీంద్ర, ఎ.గఫూర్ పాల్గొన్నారు.

బలపడుతోన్న 'బిసి ఐక్యత భవన్'

– జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల నియామకం

ప్రజాశక్తి-కావలి : బడుగు బలహీన వర్గాల రాజ్యాధికార సాధనే ఏకైక ఆశయంగా ఏర్పాటైన బిసి ఐక్యత భవన్ ఆర్గనైజేషన్ రోజురోజుకూ బలపడుతోందని కావలి వ్యవస్థాపక అధ్యక్షుడు బిస్ని వరప్రసాద రావు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా మత్స్యకార వర్గానికి చెందిన ప్రళయ కావేరి శ్రీకాంత్ నియమితులయ్యారు. ప్రస్తుతం శ్రీకాంత్ టిడిపి కావలి రూరల్ తెలుగుయువత ఉపాధ్యక్షుడుగా సేవలందిస్తున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండయ్యగారిపాలెం గ్రామానికి చెందిన ప్రసాద్‌గౌడ్‌ను నియమించారు. ప్రస్తుతం ప్రసాద్‌గౌడ్ టిడిపి కొండయ్యవారి పాలెం వార్డ్ మెంబర్‌గా, రూరల్ తెలుగుయువత కార్యదర్శిగా ప్రజాసేవలో ఉన్నారు. ప్రసాద్‌గౌడ్ టిడిపి సీనియర్ నాయకులు, బిసి రాజ్యాధికార పోరాటయోధుడిగా పేరు తెచ్చుకోవడం విశేషమన్నారు.

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-కావలి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పి4 కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సూచనల మేరకు శుక్రవారం సంయుక్త 'సేవాసంస్థ కార్యాలయంలో' ఆ సంస్థ సభ్యుల సహకారంతో 23 బంగారు కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, బియ్యం, కూరగాయలు పంపిణీ చేసి వితరణ చేయడంతో పాటు పిల్లల పేర్లపై ప్రతినెలా పోస్టాఫీస్‌లో రూ.1000 నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న బంగారు కుటుంబాలకు బి.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ షేక్ రఫీ అహ్మద్ అల్పాహార భోజన పాకెట్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ బి.సతీష్, ప్రముఖ వ్యాపారవేత్తలు వేలూరు జయచంద్ర నాయుడు, మెడికల్ బెస్ట్ బిల్డ్ అధినేత నరసింహారావు, కావలి నియోజకవర్గం పి4 కోఆర్డినేటర్, యంగ్ ప్రొఫెషనల్ గుండెమడకల సత్యానందం, విశ్రాంత హెచ్ఎం సి.శారద, విశ్రాంత బి.సి.హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ షేక్.ఖాదర్ బాషా, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎం అజిత్ బాబు, మీసాల మేను సేవాసంస్థ అధ్యక్షుడు రాయపాటి దిలీప్, విజన్ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు షేక్.రఫీ అహ్మద్, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో కార్యాలయ గది ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని యారదచలిలోని రాధాకృష్ణ మందిరంలో కార్యాలయ గదిని శుక్రవారం ప్రారంభించారు. డాక్టర్ బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి, డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డిల జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు బొమ్మిరెడ్డి అరవిందమ్మ, డాక్టర్ ప్రదీప్, బొమ్మిరెడ్డి తారకనాథ్ రెడ్డి, డాక్టర్ గీతికలు సుమారు రూ.3లక్షల నిధులు అందించడంతో ఆ గది నిర్మాణాన్ని చేపట్టారు. నిర్మాణం చేపట్టిన గదిని బొమ్మిరెడ్డి అరవిందమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ సివాచి ఆదిశేషయ్య, కోట్టూరు పాణకాల పెంచలయ్య, మాలకొండారెడ్డి, ప్రదీప్, మల్లికార్జున యాదవ్, వెంకటయ్య, సాధిక్ హుస్సేన్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి-కావలి : దేశంలో పెరుగుతున్న పేదరిక నిర్మూలపై అవగాహన పెంచుకొని ఆర్థికంగా సామాజికంగా నిరుపేదలు అభివృద్ధి చెందాలని జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ముసునూరు మర్రిచెట్టు గిరిజన కాలనీలో నిరుపేద గిరిజనులకు పట్టుబట్టలతో పాటు అక్షరాల కిట్లను పంపిణీ చేసి, నిరుపేదలు జీవిస్తున్న గిరిజనులకు ప్రపంచ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా అవగాహనా సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన కాలనీ వాసులు పాల్గొన్నారు.

టపాసుల అక్రమ నిల్వలు స్వాధీనం

ప్రజాశక్తి-అల్లూరు : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ పెండ్లి రాజేష్ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 55 టపాసుల గిఫ్ట్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు బిట్రగుంట పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్.ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ విశ్వనాథరావుపేట గ్రామానికి చెందిన పెండ్లి రాజేష్ ఇంట్లో అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినట్లు సమాచారం అందడంతో వారి ఇంటికి వెళ్లి సోదాలు చేయగా ఆయన టపాసులను పట్టుకున్నారు. టపాకాయలను అక్రమంగా నిల్వ ఉంచిన రాజేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. బోగోలు మండలంలో లైసెన్సు లేకుండా టపాసులు విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

గుండెపోటుతో గిరిజన యువకుడు మృతి

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు మండలం మైథిలీ సెంటర్ గిరిజన కాలనీలో నివాసం చేస్తున్న కొండ కృష్ణ (24) అనే గిరిజన యువకుడు గురువారం రాత్రి అనుమానాస్పదంగా గుండెపోటుకు గురై మృతి చెందాడు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న పెంచు కృష్ణ ఆకస్మిక మరణం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.

25 దుకాణాలకు మాత్రమే అనుమతులు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : దీపావళి పండుగను పురస్కరించుకొని మున్సిపాలిటీ పరిధిలో 25 బాణాసంచా దుకాణాలకు అనుమతులు మంజూరయ్యాయని స్థానిక సిఐ శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 20 బాణాసంచా దుకాణాలకు అనుమతులు ఉండగా అవి మళ్లీ రెన్యువల్ చేసుకోగా ప్రస్తుతం నూతనంగా మరో 5 దుకాణాలకు తహశీల్దార్, అగ్నిమాపక శాఖ అనుమతులతో లైసెన్సులు ఇవ్వడం జరిగిందన్నారు. ఎస్ఐ సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

ప్రజాశక్తి-కొడవలూరు : కొడవలూరు జెడిపి హైస్కూల్లో శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నిర్మల మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒ అంకయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు రామ్ మీజా యశ్మిత, నాగరాజా, శాంతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండలంలోని అనుమసముద్రంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఒ పి.సునీలత పాల్గొన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జి.కస్తూరి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

పోర్టు కార్మికులకు బోనస్ ఇవ్వాలి

ప్రజాశక్తి-ముత్తుకూరు

కృష్ణపట్నం పోర్టులో పనిచేస్తున్న కార్మికులకు దీపావళి బోనస్‌ను త్వరితగతిన చెల్లించాలని పోర్టు వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ గోగుల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక శ్రామిక భవనంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ సమయం వస్తున్న కూడా ఇప్పటివరకు బోనస్ ఇవ్వక పోవడం ఏమిటని ప్రశ్నించారు. కృష్ణపట్నం పోర్ట్ యాజమాన్యం ఆదాయంలో ఉంటూ అవార్డులు తీసుకుంటూ కూడా కార్మికులకు బోనస్ ఎందుకు ఇవ్వడం లేదని వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ నిలదీశారు. ఆదాయంలో ఉంది కాబట్టి 20శాతం బోనస్ ఇవ్వాలని కోరారు. 75 రోజులకు జీతం లెక్క కట్టి బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలియజేశారు. అక్టోబర్ నెల వేతనంతో చెల్లించాల్సి ఉండగా ఇంకా ఇవ్వకపోవడం ఎంతవరకు న్యాయమని కార్మికులు ఎలా బతకాలని గోగుల ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు కృష్ణపట్నం క్లస్టర్ అధ్యక్షుడు గడ్డం అంకయ్య మాట్లాడారు. అన్ని పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ అక్టోబర్‌లో దీపావళి సందర్భంగా బోనస్ చెల్లించాలని కోరారు. లేనిపక్షంలో కార్మికుల తరఫున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో సిఐటియు ముత్తుకూరు మండలం కన్వీనర్ గోడ భాస్కర్, కమిటీ సభ్యులు నక్క శ్యామ్‌ప్రసాద్, కల్లూరి నాగరాజు, గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పోర్టు వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ గోగుల శ్రీనివాసులు

కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి-ముత్తుకూరు

రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎపి జెన్కో థర్మల్ కేంద్రం జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం ప్రాజెక్టు గేటు వద్ద కార్మికుల సమస్యలపై జాయింట్ యాక్షన్ కమిటీ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టింది. పనిచేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని జెఎసి డిమాండ్ చేసింది. అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలనిజాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర స్థాయిలో జరిగే చర్చలు సఫలం కాకపోతే సమ్మెకు వెళ్తామని కార్మికులు తెలియజేశారు. థర్మల్ కేంద్రం వద్ద కాంటాక్ట్ కార్మికులు నిరసన చేస్తున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వం అక్కడకు పోలీసు బలగాలను మోహరించింది. పెద్దఎత్తున పోలీసులు ప్రాజెక్ట్ గేటు వద్ద బందోబస్తు నిర్వహించారు. వందలాది మంది పోలీసులు ఉన్నారు. అవాంఛనీయ సంఘటన లు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పోలీస్ బందోబస్తుతో ప్రాజెక్టు వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. కార్మికుల తమ సమస్యలపైన పోరాటం చేస్తూ సమ్మెకు వెళ్లే ప్రయత్నంలో ఉండగా బందోబస్తు చేశారు. కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు గోడ భాస్కర్, నక్కా శ్యాంప్రసాద్, కల్తూరినాగరాజు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

సమ్మె చేస్తున్న కార్మికులు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

మండలంలోని దామరమడుగు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవాజ్ మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం వ్యాచారచన పోటీలు నిర్వహించారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా 8, 9, 10 తరగతులకు సంబంధించిన 72 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్, మండల కార్యదర్శి షేక్ మునీర్ భాషా, ఉపాధ్యక్షులు షేక్ జానీ బాషా, షేక్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒ.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి, షేక్ ఖాదర్ బాషా, షేక్ రసూల్, మదన్ మోహన్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మండల ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను జిల్లా ఆవాజ్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె రషీద్ అందజేయనున్నట్లు మండల ఆవాజ్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ రహమతుల్లా తెలియజేశారు. కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ సభ్యులు షేక్.ఖాజావలీ, సయ్యద్‌నాయబ్, ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామతీర్థం ఆలయ పాలకమండలి ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి-విడవలూరు

శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం సందర్భంగా రామతీర్థం గ్రామానికి విచ్చేసిన ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ఆలయ పాలకవర్గ మండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. పుష్ప గుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వేద పండితులు పూర్ణకుంభంతో అపూర్వ స్వాగతం పలికారు. స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అర్చకులు ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డికి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటి ఛైర్మెన్, సభ్యులకు ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అతిరాల సురేష్ కృష్ణ ఛైర్మన్‌గా 11 మంది సభ్యులతో నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో జెడ్‌పి వైస్ ఛైర్మన్ విజయలక్ష్మి, మండల టిడిపి అధ్యక్షులు ఏటూరు శ్రీహరి రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, ఆడపల శ్రీధర్ రెడ్డి, ఆవుల వాసు, పాశం శ్రీహరి రెడ్డి, చెముకుల శ్రీనివాసులు, చెముకుల చైతన్య, పూండ్ల అచ్యుత్ రెడ్డి, సత్యంరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

ప్రజాభిప్రాయం లేని సోలార్ ఏర్పాటు వద్దు..

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని కుర్రపల్లి గ్రామంలో ప్రజా అభిప్రాయాల సేకరణ చేయకుండా ఏర్పాటు చేసే సోలార్ నిర్మాణం ఏర్పాటు చేయవద్దని టిడిపి, రైతు సంఘం, ఎంపిటిసితో గ్రామస్తులు తహశీల్దార్ ఎల్.రామ్మో హన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కుర్రపల్లి, బిసి కాలనీ ప్రజలు రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య, ఎంపిటిసి కాకు విజయ గ్రామ టిడిపి నేతతో తహశీల్దార్ కార్యాలయంకు చేరుకొని వారు మాట్లాడారు. గ్రామంలో ప్రజలకు తెలియకుండా దండోరా వేయకుండా గ్రామ పశువుల మేత పోరంబోకు భూమిని ప్రభుత్వభూమిగా మార్చి ఎన్ఆర్ఇసిఎపి వారికి అప్పజెప్పడం సరికాదన్నారు. గ్రామంలో ప్రజా సేకరణ చేయకుండా దండోరా వేయకుండా వేశామంటూ గ్రామంలో నోటీసులు అంటించడం విడ్డూరంగా ఉందన్నారు. 50 కుటుంబాలతో పాటు 70 ఎకరాలకు రైతులకు మార్గం ఉండదన్నారు కొత్తగా పెళ్లైన గ్రామంలో అధికంగా ఉన్నారని ఇప్పటికే అక్కడ నాలుగు ఇండ్ల నిర్మాణాలు ఉన్నాయని కొత్త ఇండ్ల కోసం శాసనసభ్యులు కాకర్ల సురేష్‌కు విన్నవించామన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే గ్రామాన్ని సందర్శించి ప్రజాభిప్రాయ సేకరణ చేసి ఊరినే నమ్ముకున్న గ్రామ ప్రజలను మూగజీవాలను ఇబ్బందులు కలగాకుండా భూసేకరణ చేయాలన్నారు. 161, 162 సర్వే నెంబర్లకు ఆనుకొని ఐదు మీటర్ల దూరంలో 50 ఎకరాలు ప్రభుత్వభూమి కలదని ఈ సోలా నిర్మాణం ఆ ప్రదేశంలో ఏర్పాటు చేసి గ్రామ ప్రజలను బాధపెట్టే ఇబ్బందులకు గురి చేసే ఈ భూసేకరణను ఆపాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

పేదల కోసం జిఎస్‌టి 2.0

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

పేదల పాలిట జిఎస్‌టి 2.0 ఒక వరం లాంటిదని కోవూరు ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఇందుకూరు పేటలో జిఎస్‌టి 2.0 అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు, మత్స్యకారులకు జిఎస్‌టి 2.0 అవగాహన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ జిఎస్‌టి 2.0తో ప్రజలు, వ్యాపారస్తులు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. అనంతరం ఇందుకూరుపేట సామాజిక ఆరోగ్య కేంద్రానికి రెడ్డి ల్యాబ్స్ వారు పీడియాట్రిక్, ఫిజియోథెరపీ, డెంటల్ విభాగాలకు సంబంధించి రూ.45 లక్షలు విలువచేసే మెడికల్ ఎక్విప్‌మెంట్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డి రిబ్బన్ కట్ చేసి మెడికల్ ఎక్విప్‌మెంట్ ప్రారంభించారు. అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలోనీ వైద్యం ఇందుకూరుపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో దక్కడం మండల ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. మండలంలోని ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మెడికల్ ఎక్విప్‌మెంట్‌ను బహూకరించిన రెడ్డి ల్యాబ్ యాజమాన్యాన్ని ఎంఎల్ఎ అభినందించారు. కార్యక్రమంలో జెడ్‌పి వైస్‌ఛైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మి, టిడిపి యువ నాయకుడు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రావెళ్ల వీరేంద్ర నాయుడు, టిడిపి మండల అధ్యక్షులు ఏకోళ్ళ పవన్ రెడ్డి, నెల్లూరు పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి చెంచు కిషోర్ బాబు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ దేవిరెడ్డి రవీందర్ రెడ్డి, గుడి హరికుమార్ రెడ్డి, దాసరి విజయ్ కుమార్, మత్స్యకార నాయకులు పామంజి నరసింహ, శ్రీహరికోట ప్రసాద్, మైనార్టీ నేత ఇంతియాజ్, గుండాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ ఎక్విప్‌మెంట్ కిట్‌ను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ

మంత్రి ఆనంకు ఆహ్వానం

ప్రజాశక్తి-ఉదయగిరి

సీతారాముల దేవస్థానం శంకుస్థాపనకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని ముఖ్య అతిథులుగా విచ్చేయాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్‌పి మాజీ ఛైర్మన్ పి.చెంచలబాబు యాదవ్ ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22వ తేదీన వింజమూరు మండలం గుండెమొడగల గ్రామంలో సీతారాముల దేవస్థానం శంకుస్థాపన కార్యక్రమం జరుగునని ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని ముఖ్య అతిథులుగా రావాలని ఆహ్వాన పత్రికను కార్యనిర్వాహకులు టిడిపి సీనియర్ నాయకులు అంకెనపల్లి ఓబులరెడ్డితో కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానం పలికేమన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు నాయకులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఏఐటియుసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తమ న్యాయమైన కోరికల సాధన కోసం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నవంబర్ 3వ తేదీ నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నామని ఏఐటియుసి నాయకులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్‌కు తన కార్యాలయంలో సమ్మె నోటిసును అందజేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు టౌన్ కార్యదర్శి బి.హజరత్తయ్య, ప్రచార కార్యదర్శి దొమ్మరాజు వాసు, నాగేంద్ర, ట్రెజరర్ ఎం.చెంచయ్య, సయ్యద్ రఫీ, నాగార్జున ఉన్నారు.

మహిళకు పురిటి నొప్పులు..

– వెంటనే ఆస్పత్రికి తరలించిన టోల్‌ప్లాజా సిబ్బంది

ప్రజాశక్తి-కావలి

ఆర్‌టిసి బస్సులో మహిళ పురిటి నొప్పులతో బాధ పడుతుండడంతో స్పందించిన టోల్‌ప్లాజా సిబ్బంది వెంటనే ఆసుపత్రికి చేర్చడంతో ఆ మహిళ క్షేమంగా బిడ్డకు జన్మనిచ్చింది. ఈ సంఘటన కావలి ముసునూరు టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం జరిగింది. వివరాల్లో కెళితే.. కావలికి చెందిన నాగలక్ష్మి అనే మహిళ కావలి నుంచి నెల్లూరుకు ఆర్‌టిసి బస్సులో ప్రయాణిస్తూ ముసునూరు టోల్‌ప్లాజా వద్దకు వచ్చేసరికి పురిటి నొప్పులు తీవ్రమై బాధపడుతోంది. విషయం తెలుసుకున్న ముసునూరు టోల్‌ప్లాజా సిబ్బంది వెంటనే హైవే అంబులెన్స్‌కు సమాచారం అందించి, ఆ మహిళను హైవే అంబులెన్సు ద్వారా కావలి ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. ఆసుపత్రికి వెళ్లిన 10 నిముషాల వ్యవధిలోనే నాగలక్ష్మి సాధారణ కాన్పు ద్వారా ఆడబిడ్డకు జన్మనిచ్చింది. కాన్పు అనంతరం మహిళ, బిడ్డ క్షేమంగా ఉండడంతో నాగలక్ష్మి కుటుంబ సభ్యులు ముసునూరు టోల్‌ప్లాజా మేనేజర్ గణేష్, టోల్‌ప్లాజా, హైవే అంబులెన్స్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రసవించిన మహిళతో టోల్ సిబ్బంది

సిజెఐపై దాడికి ఎంఆర్‌పిఎస్ నిరసన

ప్రజాశక్తి-కావలి : సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయ్‌పై దాడికి నిరసనగా కావలి పట్టణంలోని తహశీల్దారు కార్యాలయం ఎదుట ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు పి.శ్రావణ్‌కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. జస్టిస్ గవాయ్‌పై దాడి చేసిన వ్యక్తిని వెంటనే దేశద్రోహం కింద అరెస్టు చేయాలని, అది రాజ్యాంగంపై జరిగిన దాడిగా.. అభివర్ణిస్తూ దళితులు ఏ స్థాయిలో ఉన్న వారి మీద వివక్షపూరితమైన దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పట్టణ సీనియర్ ఎంఆర్‌పిఎస్ నాయకులు చేవూరు కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో జాతీయ ఎంఇఎఫ్ నాయకులు మంద వెంకటేశ్వర్లు మాదిగ, అక్కిలిగుంట యేసురత్నం మాదిగ, నియోజకవర్గం ఎంఎస్‌పి అధ్యక్షులు కత్తి శివమాదిగ, మనోహర్ మాదిగ, రామ్మోహన్ మాదిగ, చేవూరు ఆదిత్య మాదిగ, జాన్సన్ మాదిగ, శామ్యూల్ ఎంఆర్‌పిఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్‌పై దాడిచేసిన వారిని శిక్షించాలని ఎంఆర్‌పిఎస్ అనుబంధ సంస్థ నాయకులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల అధికార ప్రతినిధి కొప్పాల వెంకటయ్యమాదిగ, గ్రామ అధ్యక్షుడు కత్తి రాజా మాదిగ, రవింద్ర మాదిగ, ఎంఎస్‌పి మండల అధ్యక్షులు నల్లిపోగు అంకయ్య మాదిగ, మండల సీనియర్ నాయకులు తిరుపతయ్య, నాగిపోగు నాగేశ్వరావు, తిక్కవరం గ్రామ కార్యదర్శి చెన్నకేశవులు, ఎంజెపి నాయకులు – కన్నేమరకల వెంకటరమణ, పెంచలరావు, కోలకాని.నాగార్జున, ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దుత్తలూరు : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయ్‌పై దాడిని ఖండిస్తూ దాడిచేసిన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పిఎస్ ఎంఎస్‌పి నాయకులు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం కలిగిరి మండలం ఎంఎస్‌పి మండల అధ్యక్షులు బర్రె అర్జున్, మాదిగ మండల ఇంచార్జ్ గొల్లపల్లి మోహన్ ఆధ్వర్యంలో దుత్తలూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ యనమల నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ ఎంఆర్‌పిఎస్ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లకు వినతి పత్రం అందజేశారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో శుక్రవారం నిరసన ర్యాలీ చేపట్టి అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. 23వ తేదీ చలో అమరావతి కార్యక్రమాన్ని చేపడతామని, ప్రతిఒక్కరూ జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దర్శగుంట శ్రీనయ్య, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, భాను, సునీల్, శ్రీకాంత్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

సిఐ తనిఖీలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలో దీపావళి పండుగ పురస్కరించుకొని నూతనంగా టపాసుల అంగళ్ళు ఏర్పాటు చేసే ప్రదేశంలో ఆత్మకూర్ ఆర్‌డిఒ పావని ఆదేశానుసారం సంగం సిఐ వేమారెడ్డి ఆధ్వర్యంలో జాయింట్ ఇన్‌స్ట్రక్షన్ కమిటీ తనిఖీ చేశారు. సిఐ మాట్లాడుతూ దీపావళి పండుగ పురస్కరించు కొని అంగళ్లు పెట్టవలసిన వారు తప్పనిసరిగా పర్మిషన్లు తీసుకోవాలన్నారు. డిప్యూటీ తహశీల్దారు వెంకటేశ్వర్లు, ఆర్ఐ మస్తాన్‌వలీ, విఆర్ఒ కృష్ణ ప్రసాద్, ఎఎస్ఐ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

PASSPORT MISSING

I,CHINTHAGUNTA CHENNA REDDY S/O CH GURAVA REDDY, Age About : 81 Years, residing at 27-1-132,Adithya Nagar, Nellore, SPSRNellore Dt-524002. do hereby solemnly affirm and state as.
I submit that my Indian Passport No : U8435055 has been lost by me While I was Going for Xerox at Balaji Nagar area, Nellore on 01-10-2025 at 10.30 AM on The way and Inspect Best of Effect I am unable to Trace Those Passport.
If anybody found the document inform the above address

పాస్ పోర్టు పోయినది

ఓంకారం గిరిధర్, తండ్రి **మాధవయ్య,** ప్రస్తుత నివాసం: డోర్ నెం.1-258, శివాజీ కాలనీ, బుజబుజ నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-524004, అను నేను. నాకు సంబంధించిన ఒరిజినల్ పాస్‌పోర్టు నెం.**Z5219606** తే**04-11-2019** దిన హైదరాబాద్ వారు జారీ చేయబడి **03-11-2029** వరకు చెల్లుబాటు అయ్యేది. తే**08-10-2025** దిన బుజబుజ నెల్లూరులోని మా స్వంత ఇల్లు రిపేరు చేయించే క్రమంలో నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. నాయొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు ఎవ్వరికైనా దొరికినయెడల పై తెలిపిన అడ్రస్సుకు గానీ లేదా నా యొక్క సెల్: **8143536002** తెలియజేయవలసినదిగా కోరడమైనది.

NOTICE UNDER ORDER XXII RULE 9 OF C.P.C
IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE, GUDUR
I.No 351 / 2024, O.S No 289 /2023
Chennuru.Kodandarami Reddy ...Petitioner/Plaintiff
V.S
1.Katta.Venkateswarlu (Died)
2.Katta.Dharmamma and others ....Respondents/Proposed Defendants
Notice to Respondent/Proposed defendant No 5
Katta.Padma, D/o late Katta.Venkateswarlu
Kodandaramapuram, Manubolu Village
Manubolu Mandal, SPSR Nellore dt.
Whereas the petitioner filed the petition before the court for set-aside the abatement order 9-1-2024 and permitted to implead you as defendant No 5 in the suit for proper adjudication of the suit as the original borrower Katta. Venkateswarlu was died leaving behind you as one of his legal heirs and his estate was holding and enjoying by you along with other legal heirs.. As such you are hereby directed to appear before the Hon'ble court on **3rd day of November 2025** at 10-30 A.M either personally or through advocate and give answers accordingly. If you are failed to comply the orders of the Hon'ble court, the matter will be decided in your absence.
S. Gangi Reddy, M.A,B.L
Advocate for the petitioner/plaintiff
Cell No : 9440658156

NOTICE UNDER ORDER XXII RULE 4 OF C.P.C
IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE, GUDUR
I.No 352 / 2024, O.S No 289 /2023
Chennuru.Kodandarami Reddy ....Petitioner/Plaintiff
V.S
1.Katta.Venkateswarlu (Died)
2.Katta.Dharmamma and others ...Respondents/Proposed Defendants
Notice to Respondent/Proposed defendant No 5
Katta.Padma, D/o late Katta.Venkateswarlu
Kodandaramapuram, Manubolu Village,
Manubolu Mandal, SPSR Nellore dt.
Whereas the petitioner filed the petition before the court for implead you as defendant No 5 in the above suit for proper adjudication of the suit as the original borrower Katta.Venkateswarlu was died leaving behind you as one of his legal heirs and his estate was holding and enjoying by you along with other legal heirs.. As such you are hereby directed to appear before the Hon'ble court on **3rd day of November 2025** at 10-30 A.M either personally or through advocate and give answers accordingly. If you are failed to comply the orders of the Hon'ble court, the matter will be decided in your absence.
S. Gangi Reddy, M.A,B.L
Advocate for the petitioner/plaintiff
Cell No : 9440658156

Before The Principal Motor Accident Claims Tribunal : Nellore
M.V.O.P.No. 356 / 2025
Uppala Srihari - Claimant
Vs
1. Sri Kasireddy Nayana Lorry Transport, Rep.by Polaka Sivanamda Reddy, and 2 others - Respondents
Notice
To,
R3. Vinod Kumar Bais,
S/o Lalua Prasad Bais,
Driver of the Lorry bearing Reg.No.AP-04-UB-2987, residing at Ward No.6, Kumhiya Saman, Beohari, Shahdol, Madhya Pradesh - 484 776.
పై నెంబరున క్లయిమెంట్స్ మీపై నష్టపరిహారములు కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే14-11-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఎస్.నరసింహమూర్తి, బి.కాం., బి.ఎల్.,
ఎస్.శ్రీధర్, బి.కాం., బి.ఎల్.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

In The Court of The I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 170 / 2025
Andhra Pradesh Grameena Bank, Erstwhile Andhra Pragathi Grameena Bank, Kothakaluva Branch, Rep. by its **Branch Manager** - Plaintiff
Vs
Thummala Sridhar - Defendant
Notice to Defendant
Thummala Sridhar,
S/o **Venkata Seshaiah,**
D.No. 1-900, Mittamidha Street,
Near Peerla Chavadi, Kothur, Indukurpeta,
Indukurpeta Mandal,
SPSR Nellore District-524314.
పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే29-10-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
చుక్కా రమేష్, B.Com., B.L.,
షేక్ రూహి, M.Sc., L.L.B.,
యస్.సుధీర్, M.Sc., L.L.B.,
కె.హిమబిందు, M.B.A., L.L.B.,
కె.కిషోర్, B.Tech., L.L.B.,
వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

Before The Principal Motor Accident Claims Tribunal : Nellore
M.V.O.P.No. 349 / 2025
1. Golapalli Padmamma and 2 others - Claimants
Vs
1. B.Viswanadhaiah and 2 others - Respondents
Notice
To,
R1. B.Viswanadhaiah, S/o **Ramanaiah,**
(Driver of Toyota Car),
Residing at 24/2/1310,
TTD Kalyanamandapam,
Dargamitta, Nellore Rural.
R2. Mannepalli Suresh,
S/o **Mannepalli Venkatasubbaiah,**
(Owner of the Toyota Car),
Residing at Plot -60, Main Road, Sivagiri Colony, Mulapeta, SPSR Nellore District.
పై నెంబరున క్లయిమెంట్స్ మీపై నష్టపరిహారములు కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే06-11-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
టి.వి. కళ్యాణ్ కుమార్, బి.ఎ., బి.ఎల్.,
క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of The Principal Junior Civil Judge : Nellore
O.S.No. 999 / 2024
Grandhi Vijaya Lakshmi - Plaintiff
Vs
Yadala Murali Krishna - Defendant
Notice to Defendant
Yadala Murali Krishna,
S/o **Masthanaiah,**
Resident of D.No. 27.1.1014 (old), 27.2.441 (New), Opp. Old Andhra Bank, Balaji Nagar, Nellore City.
పై నెంబరున వాది మీ నుండి ప్రామిసరి నోటు బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే18-11-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
బి.బాలేంద్ర సింగ్, B.A., B.L.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.